క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఆదోని సెంట్రల్: పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.యశ్వి రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక య్యాడని హెచ్‌ఎం సిస్టర్ సుజనా తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థిని అభినందించారు. వారు మాట్లాడుతూ నంద్యాల పురపాలక ఉన్నత పాఠశాల అవరణలో ఈనెల 4,5,6 తేదీల్లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో అండర్–14 విభాగం పోటీల్లో ప్రతిభ చూపాడన్నారు. త్వరలో జరగబోయే అంతర్రాష్ట్ర త్రోబాల్ పోటీల్లో పాల్గొననున్నాడని పేర్కొన్నారు.

నివాళి

ఆదోని సెంట్రల్ : పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం చెన్నుపాటి లక్ష్మయ్య 55వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ సీనియర్ నాయకులు వి. పాపయ్య, కే. రుద్రముని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని చెన్నుపాటి లక్ష్మయ్య అంకిత భావంతో నిర్వర్తించారని కొనియాడారు. సంఘ నిర్మాణంలో ఆయన పాత్ర ఎనలేనిదన్నారు. జిల్లా కార్యదర్శి టి. గాదిలింగప్ప , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి. శ్రీనివాసులు, సభ్యులు యం.మల్లికార్జున, వై.రామాంజనేయులు పాల్గొన్నారు.

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి



మాట్లాడుతున్న కె.వెంకటేశులు

ఆదోనిరూరల్: పత్తికి క్వింటాకు రూ.10 వేల ప్రకారం గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశులు, ఆదోని అభివృద్ధి వేదిక నాయకుడు ఆదినారాయణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య కోరారు. శనివారం స్థానిక మార్కెట్‌యార్డులో పత్తి రైతుల జిల్లా సదస్సును రైతు సంఘం మండలాధ్యక్షుడు శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు పత్తి పంటకు కనీస మద్దతు ధర రూ.10 వేలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 6 లక్షల హెక్టార్ల వరకు పత్తి పంటను రైతులు సాగు చేస్తుంటే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.6 వేల నుంచి రూ.7 వేలకు మించి ధర లభించడం లేదన్నారు. సదస్సులో రైతు సంఘం జిల్లా నాయకుడు ఈరన్న, మండల కార్యదర్శి బి.అయ్యప్ప, నాయకులు చిన్నతిక్కన్న, హనుమంతురెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ఆదోని సెంట్రల్: కాంగ్రెస్ పార్టీ పూర్వ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నీలకంఠప్పతో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పార్టీ సీనియర్ నాయకుడు సాయినాథ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు నూర్‌అమ్మద్, యువ నాయకులు శ్రీనిత్ మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడంపై సంతోషం వ్యక్తం చేశారు.


కర్ణాటక మద్యం స్వాధీనం



నిందితులు, మద్యం వివరాలు వెల్లడిస్తున్న సెబ్ సీఐ హరికృష్ణ

ఆదోనిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శనివారం మోటార్ సైకిల్‌పై అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న పట్టణానికి చెందిన బోయ ఉదయ్‌కుమార్, బోయ నరసింహాను అదుపులోకి తీసుకొని, మద్యం స్వాధీనం చేసుకున్నామని సెబ్ సీఐ హరికృష్ణ తెలిపారు. వారి నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 9 మద్యం బాక్సులు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. దాడుల్లో ఎస్‌ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

ఇరుముడితో శబరిమలకు



ఇరుముడి కడుతున్న దృశ్యం

హొళగుంద: మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామం నుంచి శనివారం అయ్యప్ప మాలధారులు శబరిమలకు తరలి వెళ్లారు. మాలధారులు ఉదయమే స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారిని పూలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. మాలధారులకు గురుస్వామి మంజునాథస్వామి ఇరుముడి కట్టి వీడ్కోలు పలికారు.

ఆడండి..ప్రతిభ చాటండి

- క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో క్రీడాపోటీల నిర్వహణ
- ఇప్పటికే ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు
- ఈనెల 13వ తేదీ ఆఖరు
- 15నుంచి జనవరి 26వ తేదీ వరకు ఆటల పోటీలు

సరైన ప్రోత్సాహం లేక.. ప్రతిభను గుర్తించకపోవడంతో ఎంతో మంది క్రీడాకారులు మరుగున పడిపోతున్నారు. రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రస్థానంలో ఉంచాలని, క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడా పోటీలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించింది. 15ఏళ్ల వయస్సు నుంచి ఎవరైనా పోటీల్లో పాల్గొనవచ్చని, విజేతలకు నగదు ప్రోత్సహకాలను అందజేస్తామని ప్రకటించింది.



కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు (ఫైల్)

ఆదోని సెంట్రల్: క్రీడా సంబరాలకు ప్రభుత్వం సన్నహాలు ప్రారంభించింది. క్రీడాకారులను ప్రొత్సహించడానికి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆడుదాం- ఆంధ్ర పేరుతో పోటీలను నిర్వహిస్తుంది. 15 ఏళ్ల పై బడిన బాలబాలికలు పోటీల్లో పాల్గొనవచ్చు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు, వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను ఏర్పాటు చేసింది. ఇప్పటికే పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ నెల 13వ తేదీ వరకు అవకాశం కల్పించారు. అసక్తి కలిగిన క్రీడాకారులు గ్రామ, వార్డు సచివాలయాల్లో కానీ, వలంటీర్ ద్వారా కానీ లేదా అన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక యాప్‌ను కూడా రూపొందించారు. ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఆడుదాం- ఆంధ్ర వెబ్‌సైట్‌ను ఓపెన్ చేస్తే అందులో అధార్ కార్డు, ఫోన్ నంబర్ ఎంటర్ చేసి రిజిష్టర్ చేసుకోవచ్చు. సింగల్‌గానైనా, లేదా గ్రూపుగానైనా రిజిష్టర్ చేసుకునే అవకాశం ఉంది.

ఐదు రకాల క్రీడలు..

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఐదు రకాల కాంపిటీటివ్ క్రీడాంశాలు ఉంటాయి. మూడు నాన్- కాంపిటీటివ్ క్రీడాంశాలలో పోటీలను నిర్వహిస్తారు. 15 ఏళ్లకు పైబడిన బాల బాలికల నుంచి ఎవరైనా పోటీలో పాల్గొనవచ్చు. ముఖ్యంగా వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడలతో పాటు సంప్రదాయ క్రీడలు యోగా, టెన్నీకాయిట్, మారథాన్ పోటీలు నిర్వహిస్తారు. ఐదు దశల్లో ఈ పోటీలను నిర్వహిస్తారు. గ్రామ, వార్డు సచివాలయం, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది.

విజేతలకు బహుమతులు ఇలా

ప్రభుత్వం నిర్వహించే ఆడుదాం-ఆంధ్ర పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందించనున్నారు. మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విజేతలకు, నియోజకవర్గస్థాయి నుంచి జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందించనున్నారు.

అన్ని ఏర్పాట్లు చేశాం



ఆడుదాం- ఆంధ్ర పోటీలకు అన్ని ఏర్పాట్లు చేశాం. ఏ మైదానంలో ఏ ఆటల పోటీలను నిర్వహించాలో కూడా మ్యాప్ చేసి ఉంచాం. ప్రభుత్వం ఈ నెల 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. క్రీడాకారులు ఎవరైనా ఉంటే వలంటీర్ల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గ్రామా, వార్డు సచివాలయాలలో కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు రిజిష్టర్ చేసుకోవాలి. పోటీల్లో పాల్గొనాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ప్రైజ్ మనీ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అధికారులు అందజేస్తారు.

– రఘునాథరెడ్డి, పురపాలక కమిషనర్ ఆదోని

పోటీలు జరిగే తేదీలు..

గ్రామ/ వార్డు సచివాలయాలు: ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు
మండల స్థాయిలో: ఈనెల 21 నుంచి జనవరి 4వ తేదీ వరకు
నియోజకవర్గం: జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు
జిల్లా స్థాయి : జనవరి 11 నుంచి 21వ తేదీ వరకు
రాష్ట్ర స్థాయి : జనవరి 22 నుంచి 26వ తేదీ వరకు

ప్రోత్సాహక బహుమతులు ఇలా..

స్థానం	నియోజకవర్గం	జిల్లా	రాష్ట్ర
ప్రథమ	రూ.20వేలు	రూ.లక్ష	రూ.5లక్షలు
ద్వితీయ	రూ.10వేలు	రూ. 50వేలు	రూ.3లక్షలు

బైచిగేరి, సాంబగల్లులో 'వికసిత్ భారత్'

ఆదోనిరూరల్: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం మండలంలోని బైచిగేరి, సాంబగల్లు గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నేరుగా అందించే 17 సంక్షేమ పథకాలను వివిధ శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సావిత్రి, ఆదోని అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్, రాష్ట్రం కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితుడు విట్టా రమేష్, ఎస్సీ మోర్చా నాయకులు నాగార్జున, బైచిగేరి సర్పంచ్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శేఖర్, ఈఓపీఆర్డీ నాగరాజు పాల్గొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలి

ఆదోని సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జాబ్ నోటిఫికేషన్ విడుదల చేయాలని రాయలసీమ యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు నరేంద్ర కోరారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాబ్ నోటి ఫికేషన్ విడుదల చేస్తారని నిరుద్యోగ యువతీ, యువకులు అయా కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. నాయకులు రాజు, నవీన్, ప్రభాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అదుపుతప్పిన లారీ

ఆలూరు రూరల్: లారీ అదుపుతప్పి పొలం గట్టును ఢీకొట్టింది. మండలంలోని కరిడిగుడ్డం గ్రామం సమీపంలో శనివారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. అనంతపురం నుంచి హొళగుంద సిమెంట్ లోడుతో వెళ్తుండగా లారీ ముందు చక్రాల మధ్య ఉన్న ఇనుప రాడ్డు విరిగిపోవడంతో పొలం గట్టును ఢీకొంది. డ్రైవర్, క్లీనర్ ప్రాణాలతో బయటపడ్డారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



బ్లాక్ హెల్త్ యూనిట్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

పెద్దకడబూరు : ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే ముఖ్య లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీపీ శ్రీవిద్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యాదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.34 లక్షలతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త నమూనాల పరీక్షలు నిర్వహించేందుకు కేటాయించిన గది చిన్నగా ఉండటంతో రోగులు ఇబ్బందులు పడేవారన్నారు.సమస్యను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రత్యేక ల్యాబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. డాక్టర్ ఫిరోదజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణమోహన్, కోసిగి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ముక్కరన్న, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు రవిచంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, అర్లప్ప పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ వెంకటరమణ

ఆదోనిరూరల్: చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని ఆదోని డిప్యూటీ ఈఓ వెంకటరమణ అన్నారు. శనివారం మండలంలోని ఆరేకల్ గ్రామంలోని బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రిన్సిపాల్ సునీత ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. విద్యార్థుల ప్రయోగాలను అడిగి తెలుసుకున్నారు. వాటి వల్ల కలిగే ఉపయోగాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదల, కృషితో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. అంతకముందు ఎన్‌సీసీ స్టూడెంట్స్ డిప్యూటీ ఈఓకు స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ ఈఓను ఉపాధ్యాయులు సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం



ఆలయ ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

హొళగుంద: మండల కేంద్రం సమీపంలో వెలసిన అగ్రహార ఆంజనేయస్వామికి శనివారం కార్తీక మాసం పురస్కరించుకుని సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు అర్చనలు, పంచామృతభిషేకం, ఆకు పూజ, మహామంగళహారతి, నైవేద్య సంతర్పణ ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో పలు ఆకారాల్లో వెలగించిన దీపాలు భక్తులను అమితంగా ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. రాత్రి అన్నదానం, భజన కార్యక్రమాలు జరిగాయి.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఆదోనిఅర్బన్: మండలంలోని గణేకల్ గ్రామ సమీపంలో శనివారం కూలీ పనికి వెళ్లి తిరిగొస్తున్న నలుగురిని బైకు ఢీకొనడంతో గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని ఆదోని ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కడితోట గ్రామానికి చెందిన ఉశేనమ్మ, కావేరి, అంజినమ్మ, రమేష్ కూలీ పనులు చేస్తుండేవారు. పని ముగించుకొని స్వగ్రామానికి వెళ్తున్న వారిని గణేకల్ గ్రామ సమీపంలో బైకు ఢీకొట్టింది. దీంతో నలుగురికి గాయాలయ్యాయి.


16న మండల సర్వసభ్య సమావేశం

కౌతాళం : ఈనెల 16వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుబ్బరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మూడు నెలలకొకసారి నిర్వహించే సమావేశంలో మండలంలో అభివృద్ధి పనులు, వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించనున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారులు ఈనెల 14వ తేదీలోపు అభివృద్ధి నివేదకలను ఈమెయిల్ ద్వారా పంపాలని సూచించారు. సమావేశానికి పూర్తి సమాచారంతో రావాలన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆదోనిరూరల్: ఎనిమిది వారాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ వేతనాలను వెంటనే చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.లింగన్న కోరారు. శనివారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశమై మాట్లాడారు. తీవ్రమైన కరువు పరిస్థితుల వల్ల ఉపాధి హామీ పనులు నవంబర్ ముందు నుంచే ప్రారంభమయ్యాయని, చాలా గ్రామాల్లో చేసిన పనికి నేటికీ వేతనాలు రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. అలాగే వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు పనులకు వెళ్లే పరిస్థితి లేదని, వారికి అదనంగా పని దినాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం గ్రామ కమిటీ కార్యదర్శి కర్ణ, మండలాధ్యక్షులు రంగన్న, కూలీలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రణ మండల ఆంజనేయస్వామి



కోసిగిలో స్వామి వారికి హారతినిస్తున్న అర్చకులు

ఆదోనిఅర్బన్: కార్తీకమాసం చివరి శనివారం సందర్భంగా పట్టణ శివారులోని రణమండల కొండలో వెలిసిన శ్రీ రణమండల ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు టి.జి.పాండురంగ శెట్టి ఆధ్వర్యంలో కార్తీకమాస నిత్య ప్రసాదసేవా సమితి సభ్యులు స్వామివారికి ఫల పంచామృతాభిషేకం, సింధూరసేవ, తులసీ, పూలహారం, అలంకారం, నైవేద్యం, మహామంగళహారతి పూజలు చేపట్టారు. పాఠశాలలకు సెలవు కావడంతో పట్టణంలోని భక్తులు కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

కౌతాళం: మండలంలోని అంజనేయస్వామి ఆలయాలకు శనివారం భక్తులు అధికంగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అగసలదిన్నె, బుడుములదొడ్డి, ఎరిగేరిలో వెలసిన పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయాల్లో స్వామిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున అర్చకులు స్వామికి సుప్రభాతసేవ, మహామంగళహారతి, ఆకు పూజ, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేపట్టారు. బుడుములదొడ్డిలో భక్తులకు అన్నదానం చేశారు.

కోసిగి: స్థానిక కడపాళెం వీధిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి శనివారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. వేకువజాము నుంచి ఆలయ అర్చకులు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారి జలాభిషేకం, పంచామృతాభిషేకం, వస్త్రాలంకరణ, వెండి కవచ అలంకరణ, ఆకు పూజలు గావించి మహా మంగళ హారుతులు ఇచ్చారు. భక్తులు తెల్లవారుజాము నుంచే తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఈనెల 13వ తేదీన కార్తీక దీపోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ సతీష్‌కుమార్

కోసిగి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతోందని ఎస్‌ఐ సతీష్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు మాణిక్యరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ రేణుక ఆలయ మైదానంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు.క్రీడాస్ఫూర్తితో ఆడాలని అదే గెలుపు వైపు తీసుకెళ్తుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడకారులు జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి సర్పంచ్ అయ్యమ్మ, మాణిక్యరాజులు రూ.20వేలు మొదటి బహుమతి, కడపాళెం కాలనీ పెద్దలు ద్వితీయ బహుమతి రూ.10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌కు వివిధ ప్రాంతాల నుంచి 30 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు చెప్పారు. నాయకులు కోసిగయ్య, రాజేష్, లక్ష్మన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు







ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు,రాజానగర్ క్యాంప్‌లో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం, చింతకుంటలో పార్టీ జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం

కౌతాళం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రహ్లాదాచారి, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన పథకాలు, కుటుంబాలకు కలిగిన ప్రయోజనాల గురించి వివరించారు. సచివాలయ-1 పరిధిలోని శివప్పనగర్, కామవరం రస్తాలో పర్యటించి నవరత్నాల ఫలాలు వివరించారు. మాజీ సర్పంచ్ అవతారం, పీఎంసీ చైర్మన్ వడ్డె రాము, మాజీ ఎంపీటీసీ చౌదరిబసవ, నాయకులు అబ్దుల్‌సమద్, భీమేష్, వీరేష్, కార్యదర్శి ఆంజనేయులు, వీఆర్‌ఓ ఆదెప్ప పాల్గొన్నారు.

రాజానగర్ క్యాంప్‌లో..

వైఎస్సార్‌సీపీతో రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమైందని కౌతాళం సింగిల్ విండో అధ్యక్షుడు దాట్ల కృష్ణంరాజు, పార్టీ మండల అధ్యక్షుడు ప్రహ్లాదాచారి, సచివాలయ కన్వీనర్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కౌతాళం శివారు ప్రాంతమైన రాజానగర్ క్యాంప్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికులకు సంక్షేమ పథకాల గురించి వివరించారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

కోసిగి: కుల,మత, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని జేసీఎస్ మండల కన్వీనర్ పి.మురళీమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చింతకుంట గ్రామంలో సర్పంచ్ పద్మ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. ముందుగా గ్రామ ప్రధాన రోడ్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయంలో సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ప్రారంభించారు. ఎంపీపీ ఈరన్న, గ్రామ నాయకులు ఈరన్న, చింతలయ్య, మాన్వి వెంకటేష్, మునెయ్య, పల్లెపాడు లంకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెల్లాల మధుసూదనశర్మ,



హాజరైన ప్రజలు

ఆదోనిఅర్బన్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకే ఓటు వేసి అభివృద్ధి బాటలు వేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, వార్డు ఇన్‌చార్జ్ చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ప్రజాశీస్సులు పొందిన నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. పట్టణంలోని 21వ వార్డు పరిధిలో శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ, అనంతరం అభివృద్ధి ఫలాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఆయా సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన పూర్తిస్థాయి మెజార్టీతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు వర్తింపజేసి వారి అభివృద్ధికి దోహదపడుతున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను జగనన్న సంపూర్తిగా నెరవేర్చారన్నారు. అభివృద్ధి, పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు కన్వీనర్‌లు చిన్నాగౌడ్, రంగస్వామి, లక్ష్మన్న, రఫిక్, లలిత, రేఖమ్మ, సురేష్, మంజునాథ్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన సీతా, రామ, లక్ష్మణుల విగ్రహాలు

ఆస్పరి: మండలంలోని హలిగేర గ్రామ సమీపంలోని కూర్మనారాయణస్వామి క్షేత్రంలో శనివారం హనుమప్పతాత, సీతా, రామ, లక్ష్మణుల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమం, మంగళహారతులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

పెరవలిలో 21న వేలం

మద్దికెర : పెరవలి గ్రామంలోని శ్రీరంగనాథస్వామి దేవాలయంలో తలనీలాలు ఏడాది పాటు పోగుచేసుకునుటకు ఈనెల 21న గురువారం 11 గంటలకు ఈ టెండర్‌కం . సీల్డ్ కొటేషన్ కం, బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దస్తగిరి గౌడ్, ఈఓ చంద్రశేఖరరెడ్డి శనివారం తెలిపారు.